గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా ప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

స్థాపన 1938 101983 సంపాదకులు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd No. H. 92

సంపుటి 9 సంచిక: 161 • • హైదరాబాదు 2-7-1966 శనివారం • • 4 పేజీలు 7 పైసలు

రైల్వేల అభివృద్ధికి 690 మిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ, జులై 1

వర్తమాన సంవత్సరంలో రైల్వేల అభివృద్ధి కార్యక్రమానికి 690 మిలియన్ డాలర్ల మేరకు భారత రైల్వే బోర్డు పెట్టుబడి పన్నారు. ఇందులో 116 మిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఉంటుంది. ఇటీవల అంతర్జాతీయ అభివృద్ధి సంఘం వారు భారత రైల్వేలకు 68 మిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేశారు. 1949 నుండి రైల్వేలకు 576.8 మిలియన్ డాలర్ల ఋణం ప్రపంచ బ్యాంకు నుండి లభించింది.

ముఖ్యమంత్రిని బలపరుస్తూ సంతకాల ఉద్యమం

అన్ని జిల్లాలలో ప్రారంభించబడే అవకాశం

హైదరాబాదు, జులై 1

కృష్ణాజిల్లా కాంగ్రెసు లెజిస్లేటర్ల సమావేశం గత రాత్రి ఇక్కడ జరిగింది. ఇందులో ముఖ్యమంత్రి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుడగు శ్రీబ్రహ్మానంద రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఒక మెమోరాండం సిద్ధం చేయబడినది.

కృష్ణా జిల్లా కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు ఈ సమావేశానికి ఈజిల్లా వారయిన రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పరీదాను వర్తిసాను ఎక్సయిజ్ మద్య నిషేధ శాఖా మంత్రి ఎం. ఆర్. అప్పారావు హాజరు కాలేదు.

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదని ఈ మెమొరాండములో ప్రస్తావించిన అంశాన్ని శీఘ్రచర్య తరువాత తొలగించ బడింది. ఈ అంశాన్ని ప్రస్తావించడాన్ని దాక్టరు చంద్రశేఖరావు గారితో కె. కేశవేశ్వర్లు వ్యతిరేకించారు. ఈ జిల్లా కాంగ్రెసు లెజిస్లేటర్లు సంతకాలు చేసినట్టి ఈ మెమొరాండం కాంగ్రెసు హైకమాండుకు ప్రధానికి పంపబడుతుంది. ఇదేవిధముగా రాష్ట్రములోని అన్ని జిల్లాల కాంగ్రెసు శాఖ సభ్యులచే మెమొరాండాలు తయారుచేయబడుతాయని తెలుస్తున్నది. ఈ సమావేశములో కామినేని అప్పారావు శ్రీమతి వి. కమలకుమారి, పి. లక్ష్మణరావు, అప్పిరెడ్డి జోసెఫ్, ఘంటా కృష్ణ పాల్గొన్నారు.

29 టన్నుల ఉపగ్రహ ప్రయోగానికి అమెరికా సన్నాహాలు

వాషింగ్టన్, జులై 1

అమెరికా బుధవారం వాసు కేప్ కెనెడి (ఫ్లారిడా) నుంచి 29 టన్నుల బరువుగల భారీ ఉపగ్రహాన్ని ప్రయోగించాలనుకున్నది. ఇంత బరువుగల ఉపగ్రహాన్ని అమెరికా ఇంతవరకు ప్రయోగించలేదు.

వాటర్ అపోలో రెండవ అంతరాష్ట్ర (వాటర్ 1) ఎలా పని చేస్తుందో ఈ ఉపగ్రహం వివరిస్తుంది. 1970లోగా అమెరికా చంద్రుడియాత్రకు ముగ్గురు అమెరికన్ వ్యోమగాములను పంపే కార్యక్రమంలో ఉపయోగించే భారీ రాకెట్టు వాటర్.5 ను మరింత వృద్ధిపరచి దీనిని తయారు చేశారు. పూర్వపు సమయంలో ప్రపంచ ఉపగ్రహాన్ని ఇంతకు ఎలా పని చేసేదీ ఈ ప్రయోగంలో పరిశీలిస్తారు. జాతీయ విమాన వ్యోమనౌకా పరిపాలనా సంస్థ (నాసా) ప్రకటించింది.

ఈ పరీక్షల నిమిత్తము రెండవ అంతరాష్ట్ర రాకెటు మూడు వాలుగు ప్రదక్షిణలు చేస్తుంది. రెండవ అంతరాష్ట్ర రాకెటు పూర్ప్రదక్షిణ తర్వాత ప్రవేశించిన తరువాత అందులో సుమారు పది టన్నుల ప్రయోగపరికరాలు ఇందనున్నాయి. ఈ ప్రయోగాన్ని ఇక్కడి కేంద్రం నుండి సమీపంలోనే సమీపం నుండి ఇక్కడ ఇంతవరకు ప్రయోగించలేదు.

కరెన్సీ నోట్లకు బదులు కంకరరాళ్ళు

అనంతపురం, జులై 1

ఒక్కొక్కదానిలో రు. 10 వేల విలువచేసే కరెన్సీ నోట్లు ఉంచిన పార్సిళ్లు రెండు ఇక్కడి నుండి మద్రాసుకు పంపగా వాటిని విప్పిచూడి వరకు నోట్ల బదులు రాళ్ళు ఉన్నాయని ఇక్కడి బ్యాంకు పనిచేసిన ఫిర్యాదును పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

అధికధరలకు నిరసనగా ప్రదర్శన

జనగామలో

(మా విలేఖరి)

జనగాము, జులై 1

ఇటీవల 19 వ వార్డు యువకుల సంఘం ఆధ్వర్యాన అధిక ధరలకు వ్యతిరేకంగాను, ప్రజలకు నిత్యావసర నిరసనాయిలు, అనేక జీవితావసర వస్తువులు పరిణయిన ధరలకు దొరకనందులకు నిరసన ప్రదర్శనలు జరిగినాయి.

జనగాము పట్టణములో దాదాపు 25 వేల జనాభా గల ఈ పట్టణములో నిత్యావసర నిరసనాయిలు దొరకనందున ప్రజలు చిరాకులో యుండవలసివస్తుంది. జనగాము సివిల్ సప్లయి అధికారులు వర్తకులకు సరియైన ధరలకు నిత్యావసర నిరసనాయిలు మొదలయిన వస్తువులను ప్రజలకు అందచేయాలని అధికారులు వర్తకులకు ఉద్బోధించినగాని వారు యథావిధిగానే బ్లాక్ మార్కెటీ నడుపుచున్నారు. కిలో సూనె 5-50 నుండి 5.25 పైసల ధరలు మొదలగు జీవితావసర వస్తువుల ధరలు రోజురోజుకు చుక్కలంటుచున్నవి. ప్రభుత్వం అధికారులు ఈ అధిక ధరలను అదుపులో పెట్టాలని నిత్యావసర నిరసనాయిలు సరియైనధరలనదుపాయాలు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



విశాఖపట్టణం విమానాశ్రయంలో గత నెల 25న దిగినప్పుడు ప్రధాని శ్రీమతి గాంధి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సాంస్కృతిక వ్యవహారాలమంత్రి పి. వి. జి. రాజు ఇతరులు ఫోటో దిగారు.

5వ ఉక్కుకర్మాగారం

విశాఖలోనే నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ అభ్యర్థన

శాసనసభలో అధికార తీర్మానము

హైదరాబాదు, జులై 1

వాలుగో పంచవర్ష ప్రణాళిక కాలంలో విశాఖపట్నంలో నేరవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పి ఆంగ్లో అమెరికను న్వోయమ్ సిఫారసును కేంద్ర ప్రభుత్వం మన్నించాలని నేడు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవముగా తీర్మానం ద్వారా అభ్యర్థించారు.

మిశ్రవాద కమ్యూనిస్టు సభ్యుడు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానానికి బదులుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో నేడు ఉక్కుఫ్యాక్టరీ విషయమై ఒక అధికార తీర్మానం ప్రవేశపెట్టారు.

విశాఖపట్నంలో 5వ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే అంశాన్ని మరో కమిటీకి లేక కమిషన్‌కు నివేదించకుండా కర్తవ్యమ్ సిఫార్సు సమసరించి అసలు యావముగా ఉక్కు కర్మాగారాన్ని విశాఖలోనే నెలకొల్పాలని ఈ తీర్మానం ప్రార్థిస్తున్నది.

ఈ తీర్మానానికి మిశ్రవాద కమ్యూనిస్టులు ప్రతిపాదించిన సవరణ మముఖ్యమంత్రి సూచనపై ఉపసంహరించుకున్నారు. కేంద్ర ఉక్కు ఫ్యాక్టరీని ఇనుపగనులకు సమీపములో రాష్ట్ర ప్రజలు ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తుందని హెచ్చరణ ఉద్దేశించినది.

ఈ తీర్మానం రాష్ట్ర ప్రజల ఏకైక అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నదని, ఈ తీర్మానాన్ని ప్రధానికి, కేంద్ర ప్రణాళికా సంఘానికి స్పీకర్ పంపించగలరని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రజాదోళన లేనిది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం త్వరగా తీసుకోదని, ఒక నెల రోజులలోగా కేంద్రం ఎలాంటి నిర్ణయం చేయనిపక్షములో శాసనసభ సమావేశాన్ని తిరిగి పిలిపించాలని శ్రీ యస్. ప్రసాదరావు సూచించారు.

ఆ తరువాత ఈ తీర్మానంపై జరిగిన చర్చలో సభ్యులు ఉక్కుకర్మాగారాన్ని ముక్కలు చేసి విశాఖలో స్థాపించే ప్రతిపాదనను వ్యతిరేకముగా వ్యతిరేకించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (నేషనల్ డెమోక్రాటిక్) మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని సాధించడానికి ముఖ్యమంత్రి అఖిలపక్ష ఉద్యమానికి బాయికట్టాలని కోరారు.

శ్రీ గొట్టు లచ్చన్న (స్వతంత్ర) ఉక్కుఫ్యాక్టరీ కోసం రాష్ట్ర ప్రజలు అధికారాన్ని వ్యక్తం చేయడానికి ఒక "డిమాండు చార్టు" తయారు చేయాలని సూచించారు. శ్రీ బావిలాల్ గోపాల కృష్ణయ్య (ఇండి) పసంగిస్తూ కేంద్రం తీర్మానాలు ఖాతరు చేయకపోతే ఉద్యమం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయహక్కు

పాకిస్తాన్ వాదానికి చైనా ప్రధాని చౌఎన్‌లై సమర్థన

న్యూఢిల్లీ, జులై 1

చైనా-పాకిస్తాన్‌ల మైత్రి, అవగాహనలక్ష్యంతో ఏర్పడలేదని, అంతర్జాతీయ పరిస్థితులు కారణమని చైనా ప్రధాని చౌఎన్‌లై అన్నారు.

చైనా ప్రధాని చౌఎన్‌లై గౌరవార్థం ఏర్పరచిన విందులో ప్రసంగిస్తూ పాకిస్తాన్ అధ్యక్షులు పై విషయాన్ని ప్రకటించారు.

ఉభయ దేశాలమధ్య చరిత్రాత్మకమైన సంబంధాలున్నాయని తెలుపుతూ అయూబ్ రెండు దేశాల ప్రజల దృష్ట్యా మైత్రి సంబంధాలు అభివృద్ధి చేసుకొంటున్నామన్నారు.

అత్యల్పకాలంలో చైనా అమోఘమైన అభివృద్ధి సాధించినదని ఉగ్గడిస్తూ చైనా విజయాలను పాకిస్తాన్ హర్షించుచే కాక తమ దేశాభివృద్ధి చైనా అనుభవాన్ని వినియోగించుకొంటామన్నారు.

చైనా-పాకిస్తాన్ మైత్రి ఉభయ దేశాల ప్రజలూ వాంఛిస్తున్నారు కనుక అది అభేద్యమని చైనా ప్రధాని చౌఎన్‌లై అన్నారు.

అయూబ్ అహోవాకి తమ కృతజ్ఞతను ప్రకటిస్తూ చైనా ప్రధాని పై విషయాన్ని వెల్లడించారు.

ఉభయ దేశాల మైత్రి పరీక్షలో నెగ్గగలదని చరిత్ర నిరూపించినదని ఇకముందు కూడా నిరూపించగలదని చౌఎన్‌లై అన్నారు.

విదేశీ దురాక్రమణను ఎదిరించి దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకొంటున్న పాకిస్తాన్ ప్రజలకు చైనా ప్రజలు సహాయము చేస్తారన్నారు.

కాశ్మీరు ప్రజలకు స్వయంనిర్ణయాధికారం ఉండాలన్న పాకిస్తాన్ వాదాన్ని చైనా ప్రధాని బలపరచారు.

అగ్నిప్రమాదాలలో అయిదుగురి మృతి

హైదరాబాదు, జులై 1

ఆదిలాబాదు జిల్లా బాలాగామ్‌లో నిన్నజరిగిన అగ్నిప్రమాదములో నలుగురు బాలి చనిపోయారు.

ఆదిలాబాదు జిల్లా బిల్ దుర్తిలో ఇల్లుకాలి జూన్ 29న ఒకరు చనిపోయారు. ఖందిల్‌లో కిరసనాయిలు పోస్తుండగా విస్ఫుటంకొని ఈ ప్రమాదం జరిగింది.

నగరంలో నేడు

భారతీయ విద్యా భవన్-ఆంధ్రప్రదేశ్ శాఖ రు నేటి సాయంత్రము 6 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో "వ్యాస పూర్ణిమ" జరుపుకున్నారు ఈ శాఖ చైర్మన్ డాక్టర్ బి. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పాల్గొని సందేశం చేస్తారు సంస్కృత పరిషత్ కార్యదర్శులైన పరిధి కెట్టులూరి ప్రసంగిస్తారు.

ఆంధ్ర ప్రదేశ్ కెమిస్టుల డ్రగ్గిస్టుల సభలు

హైదరాబాద్, జులై 1

జులై 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఇనిమియా జిల్లాలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ కెమిస్టులు డ్రగ్గిస్టుల సంఘము 20వ వార్షికోత్సవం జరుగుతుంది.

రోడు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వి. బి. రాజు ఈ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తారు. ఆరోగ్య శాఖ కార్యదర్శి కె. బి. లాల్ అధ్యక్షత వహిస్తాడు. రాష్ట్రపు అన్ని ప్రాంతాల నుండి దాదాపు రెండు వందల డెలిగేట్లు ఈ సభకు హాజరవుతారు.

కందుకూరులో ఆర్ట్సు సైన్సు కళాశాల

తెరువడానికి ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, జులై 1

నెల్లూరు జిల్లా కందుకూరులో ఈ విద్యాసంవత్సరం నుండి ఆర్ట్సు సైన్సు కళాశాల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. తొలుత ఆర్ట్సు సైన్సు సబ్జెక్టులతో పి.యు.సి. తరగతులు 800 విద్యార్థులతో ప్రారంభించవలసి వస్తుంది. ఈ కళాశాలలో గణిత, భౌతిక శాస్త్రము, కెమిస్ట్రీ, బాటనీ, జియాలజీ, హిస్టరీ, ఎకనామిక్సు తెలుగు ఇంగ్లీషు తెలుగులో బోధించబడుతాయి.

శ్రీవేమన ఆంధ్రభాషా నిలయములో ఛాయాపట ఆవిష్కరణసభ

హైదరాబాదు, జులై 1

నాంపల్లి వద్దనున్న శ్రీవేమన ఆంధ్రభాషా నిలయములో ఆదివారం జులై 3వ సాయంత్రము 5 గంటలకు పి. వి. పి. అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన ఛాయాపట ఆవిష్కరణసభ జరుగనున్నది.

పద్మభూషణ మాడపాటి హనుమంతరావు, శ్రీ మాన్ ఆత్మకూరి గోవిందాచార్యులు, కీ. శే. కుందుర్తి సీతారామయ్య ఛాయాపటములను ఆవిష్కరిస్తారు.

ఈ సందర్భములో శ్రీ కె. వి. రంగారెడ్డి, డా. దివాకర్ల వెంకటావధాని, డా. వి. రామరాజు, శ్రీ మాదాల వీరభద్రరావు ఉపన్యసించనున్నారు.

పెన్ కౌన్సిల్‌కు చైర్మన్ నియామకం

న్యూఢిల్లీ, జులై 1

భారత ప్రధాని వ్యాయమూర్తి పెన్ కౌన్సిల్ చైర్మన్‌గా సుప్రీంకోర్టు జడ్జి కె. ఆర్. ముధోల్కర్‌ను నామినేట్ చేశారు. వీరు ఈ పదవిని ఈనెల 4వ తేదీనుండి స్వీకరిస్తారు. పెన్ కౌన్సిల్‌లో 25 మంది సభ్యులుంటారు. ఇందులో 18 మంది వర్కింగ్ జర్నలిస్టులు వీరిలో ఆర్గురు కన్నా తక్కువ కాకుండా వార్తా పత్రికా సంపాదకులు (వీరిలో కనీసం ముగ్గురు భాషా పత్రికల వారు) ఉంటారు. ఆర్గురు వార్తా పత్రికల మేనేజిమెంట్ వైపున ముగ్గురు విద్య వైద్య సాహిత్యం న్యాయశాస్త్ర సంస్కృతి రంగాలకు మిగతా ముగ్గురు లోకసభ నుండి ఒకరు రాజ్యసభ నుండి ఉంటారు.

అస్సాంలో 35 లక్షల మంది వరద బాధితులు

గౌహతి, జులై 1

అస్సాంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల విపరీతమైన నష్టం సంభవించినది. ప్రజలు చాలా బాధలకు గురైనారు. దాదాపు 35 లక్షల మంది వరదలవల్ల అనేక రకాలుగా నష్టపోయినారు.

3600 చదరపు మైళ్ళ ప్రాంతము ఈవరదల ముప్పుకు గురైనది. 66 వేల గ్రామాలు వరదలవల్ల నష్టపోయాయని రాష్ట్ర వరదల కంట్రోలు, వ్యవసాయ మంత్రి శ్రీ మైసుల్ హాకు నెల్లడించారు.

మిజో దుండగులతో ఘర్షణ

షిల్లాంగ్, జులై 1

మిజోకొండలలోని లుంగ్లేకు నైరుతిగా ఇరువదిమైళ్ళ దూరంలో ఉన్న లుంగ్‌రాంగ్ వద్ద భద్రతా దళాలకు మిజో దుండగులకు జరిగిన ఘర్షణలో ఒక మిజో దుండగీడు చనిపోయాడు మరో ఇద్దరుగాయపడినారు భద్రతా దళాలు 15 మంది మిజో తిరుగుబాటుదారులను పట్టుకున్నారు. కొన్ని ఆయుధాలు మందుగుండు సామాగ్రి దొరికింది దుంతగుండు ఆటోమేటిక్ ఆయుధాలను వాడారు.

యు. యస్. కు జపాను అభ్యర్థన

టోకియో, జులై 1

హాకోయ్ దాలి పరిసరాలపై విమాన దాడులను అవసరమైనంతగా ఆపాలని ప్రధాని యసై పెసుట్సేకు సూచించారు.

పెకింగు రేడియోచే హిందీ ప్రసారాల సంఖ్య హెచ్చింపు

న్యూఢిల్లీ, జులై 1

చైనా రేడియో, భారతదేశ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేసింది. హిందీ భాషలో ప్రసారాల సంఖ్యను పెంచింది. పెకింగు రేడియో హిందీ ప్రసారాలను యిప్పుడు వారానికి 21 గంటలు చేయాలుంచింది.

1959 మార్చి 1వ తేదీన హిందీలో ప్రసారాలను ప్రవేశపెట్టినప్పుడు, వారానికి ఏడు గంటలు మాత్రము వాటిని ప్రసారము చేసేది. 1963 జూన్‌లో ఆ ప్రసారాలను 14 గంటలకు పెంచారు. పెకింగు రేడియో హిందీ కార్యక్రమాలను లాహోరేడియో తిరిగి ప్రసారము చేస్తున్నది. ఇప్పటి వరకూలాహోరేడియో పెకింగు రేడియో ప్రసారాలను రికార్డు చేసేది.

హోనాయి మీద దాడి వల్ల విజయ సాధన ఆలస్యం కావచ్చు

బిలిషు విదేశాంగమంత్రి మైఖేల్ స్టీవర్టు ప్రకటన

సిమ్లా, జులై 1

హోనాయిమీద విమాన దాడులు, అంతిమ విజయం వరకూ పోరాడాలన్న కృతనిశ్చయానికి ఉత్తర వియత్నాం వచ్చిన, అడ్డువల్ల త్వరగా విజయాన్ని సాధించాలన్న అమెరికా కోరిక వెరవేసేటట్టు ఇరాన అధికారాలం పట్టవచ్చిన, బ్రిటన్ విదేశాంగ మంత్రి మైఖేల్ స్టీవర్టు అన్నారు.

విహనదాడులవల్ల వియత్నాంలో శాంతిస్థాపనకు కృషి చేయాలన్న విదేశాల ఉత్సాహం నీరసించి పోవచ్చని కూడా స్టీవర్టు అన్నారు.

సూర్యాపేటలో పారిశ్రామిక వాడ

10 ఫ్యాక్టరీ భవనాల నిర్మాణం పూర్తి

హైదరాబాద్, జులై 2

నల్లగొండ జిల్లా మార్యాపేటలో నిర్మించే పారిశ్రామిక వాడలో పన్నెండు ఫ్యాక్టరీ భవనాలలో 10 పూర్తి అయినవి మిగతా రెండు పూర్తి అవుతున్నవని పరిశ్రమల శాఖ ఉపసంచాలకులు తెలిపారు. మొత్తం రు. 7815612 అంచనా వ్యయంతో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అర్థికశాఖ మంత్రి జి. ఎం. రెడ్డి తెలిపారు.

నల్లగొండ జిల్లా పరిశ్రమలలో జాతి గ్రామ పరిశ్రమల సమైనా కేంద్రము ఏర్పరచబడినదని ఇందు చర్మపరిశ్రమ ఆహారశుద్ధి నూనెలు, నట్టులు, జాతి రెల్లు గాదీ దుప్పటి దుప్పటి విద్యుత్ పరిశ్రమలు ఏర్పరచ బడినవని అర్థికమంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ సంవత్సరం మరోపని జాతి రెల్లుకు ఆయోగి యంత్రాల స్థాపనకు రాష్ట్ర ఖాదీ గ్రామ పరిశ్రమల కార్పొరేషన్ చర్యలు చేపడుతుందని తెలిపారు.

పత్రికా స్వాతంత్ర్యంలో మార్పులు

కొత్తఢిల్లీ, జులై 2

విద్యా లోధవలో త్రిభాషా సూత్రాన్ని ఈవిధంగా మార్చాలని విద్యాకమిషన్ సూచించింది:

(1) మాతృ భాష గాని లేక ప్రాంతీయ భాష.

(2) దేశ అధికార భాష, లేక ఉపభాష (ఇంగ్లీషు లేక హిందీ).

(3) జాతీయ అధుపాతన భాష లేక యూరపు భాషలలో ఒకటి. వీటిలో మరి పైన ఉదహరించిన 1, లేక 2 అంశములకు భిన్నం కాకూడదు.

దేశభాషలకంగా హిందీ భాషాస్థాయనాన్ని ప్రోత్సహించాలి ఉపదర్శములో ఎవరినీ బలవంతం చేయకూడదు

విద్యా కమిషన్ సూచించిన త్రిభాషా సూత్రములో కొన్ని రాజకీయ పేచీలు రావటానికి వీలున్నదని విద్యామంత్రి శ్రీ దాగ్లా అన్నారు.

ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకమైన సూచనలను కూడా కమిషన్ చేసినదని తెలుపుతూ, పార్లమెంటు సభ్యులు రాజీనామా ఇవ్వాలని సూచించారు

విద్యార్థులలో శిక్షణారాహిత్యం

న్యూఢిల్లీ, జులై 2

విద్యా కమిషన్ భావన

విద్యార్థులలో శిక్షణారాహిత్యము పెరుగుటకు పలు కారణాలున్నాయని విద్యాకమిషన్ భావించింది.

విద్యార్థులు, వారి తలిదండ్రులు ఉపాధ్యాయులు రాష్ట్రప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తమతమ విధ్యుక్త ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహించే వరకూ, ఈ "ఇబ్బంది" నివారణ పాయంలేదని కమిషన్ అభిప్రాయపడింది

శిక్షణలో మెరుగులన్ని భావము విద్యార్థులలో కలగటంలేనే విద్యాలయాలకు వారికి విద్యార్జనను సమకూర్చే సౌకర్యాలను బట్టి, విద్యాలయాలు చక్కగా చదవలసిన అవసరాన్ని, సాంఘిక సూత్రాలను గౌరవించవలసిన అవసరాన్ని విద్యార్థుల చేత గుర్తింప చేయగలిగే దానికిట్టి ఉంటుందని కమిషన్ అభిప్రాయపడింది-

హోనాయిపై కొరియా విమాన దాడి

సైగాన్, జులై 1

అమెరికా విమానాలు నిన్నకూడా హోనాయ్ పరిసరాలమీద బాంబులు వేశాయి. ఈ దాడిలో రెండు విమానాలను కూల్చినట్లు ఉత్తర వియత్నాం ప్రకటించింది.

హోనాయికి ఆగ్నేయ దిశగా 25 మైళ్ళ దూరంలో ఉన్న డాక్ గియాగ్ వద్ద నున్న మూడు గిడ్డంగులు మీదకూడా విమానదాడి జరిగింది

బౌద్ధుల ఆందోళన

అరెస్టయిన వారిని వదలిపెడతామని, పగోడాలకు జరిగిన నష్టానికి పరిహారం ఇస్తామని ప్రధాని కి ప్రకటించారు. ఈ రాజీ ప్రతిపాదనలను మధ్యస్థంగా ఉటున్న బౌద్ధ బాయకుబు తిన్ శాన్ మూసి సూచించారు.

918 క్వింటల్ల తరి ధాన్యము పట్టుబడి

హైదరాబాద్, జులై 1

కృష్ణా జిల్లా పామర్రు గ్రామంలో ప్రత్యేక పోలీసు నిఘాదళ ఒక గోదాముపై దాడి చేసి కట్టి చక్కుడాదాన్యం గా దాచి ఉంచిన 918 క్వింటాల్ల వడ్లను పట్టుకున్నారు ఈ వరిధాన్యం విలువ రు 40 వేలు. ఈ కేసులో ఎనిమిదిమంది స్థానికవర్తకులు ఒక రైసుమిల్లు యజమాని చిక్కుకొని ఉన్నారు.

మర్కాపూరు సబ్ స్టేషనుకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, జులై 1

మర్కాపూర్‌లోని సబ్ స్టేషనుకు 20 యూనిట్లకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలసినదిగా అనంతపురంలోని సూపరింటెండింగు ఇంజనీర్ (ఎలక్ట్రికల్)కు ఆదేశాలు పంపబడినవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర శాసనసభకు తెలిపారు.

హోనాయి పరిసరాలమీద దాడి

సిమ్లా, జులై 1

హోనాయిమీద విమాన దాడులు, అంతిమ విజయం వరకూ పోరాడాలన్న కృతనిశ్చయానికి ఉత్తర వియత్నాం వచ్చిన, అడ్డువల్ల త్వరగా విజయాన్ని సాధించాలన్న అమెరికా కోరిక వెరవేసేటట్టు ఇరాన అధికారాలం పట్టవచ్చిన, బ్రిటన్ విదేశాంగ మంత్రి మైఖేల్ స్టీవర్టు అన్నారు.

విహనదాడులవల్ల వియత్నాంలో శాంతిస్థాపనకు కృషి చేయాలన్న విదేశాల ఉత్సాహం నీరసించి పోవచ్చని కూడా స్టీవర్టు అన్నారు.

హుసేనీఆలమ్‌లో ఒకరి హత్య

హైదరాబాదు, జులై 1

గతరాత్రి హుసేనీఆలంవద్ద శంకర్ అను 26 సంవత్సరాల యువకుని కొట్టి చంపారు. ఈతర్ని కొట్టిన అయిదుగురిలో నలుగురిని పోలీసులు అరెస్టుచేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. రెండువర్గాలమధ్యగల విద్వేషమే ఈ హత్యకు కారణమైంది.

చేడే చూడి

నవరాత్రి

రీగల్ - సైదాబాదు

ఆటలు: 3-00, 6-30, 9-30

---నవయుగ

18వ మహత్తర వారం

ప్రణయం ఫ మైనప్పుడు యవకుల హృదయాల తెలిపే చిత్రం.

శ్రీ ప్రొడక్షన్స్

దిల్ దియా దర్ద్ లియా

(ఈస్టమన్ కలర్)

శ్రీ దిలీప్ కుమార్, సహిదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సజ్జన్, జానీవాకర్.

దర్శకుడు: ఎ.ఆర్.కార్దార్ సంగీతం: నౌషాద్

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 3-45, 6-00, 9-30

మరియు ప్రకాష్ - గుల్బర్గా

---విజయ రిలీజ్

6వ సంయుక్త వారం

వినోదంద్వారా ఉత్తమ సందేశాన్నిచ్చే కుటుంబగాథా చిత్రం.

దారుచిత్రా సమర్పించు

మమత

(ఈస్టమన్ కలర్)

శ్రీ అశోక్ కుమార్, ధర్మేంద్ర, మధుబాసేసి, బాలీపాత చక్రవర్తి.

దర్శకత్వం: అనిల్ సేన్ సంగీతం: రోషన్

జమ్ ఖుద్ - హైదరాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-15 6-15, 9-30

ఆటల సమయాలలో ఉన్నత రెండు తగ్గ ఉంటకు అడ్వాన్సు బుకింగ్

మరి లిబర్టీ అలంకార్ బాంబేడ్ లాతూర్ త్వరలో

ప్రదియా కాంగ్రెస్

ఆలోక్ థియేటర్ అండ్ కం. రిలీజ్

ఆంధ్రమాస పంచాంగం
ఆషాఢ శుద్ధ పూర్ణిమ
రా 1-6 మూల సా 6 1
సావ 4-8 మొ: 6-1 వరకు
పునః తెల 4-12 నుంచి
వ్యాస పూర్ణిమ
(శ్రీవిశ్వావసుశకము: 11-4-1888)
2-7-1966 శనివారము

గోలకొండ పత్రిక

ధర నెం. తు2ఫు

18వ జూలై 2 శనివారం

అకాశాన్నంటుతున్న ధరలు

ధరల పెరగుదల మమ్మరంగా సాగుతున్న రోజులలో పే రూపాయి విలువ తగ్గింపువచ్చి పడింది పులుమీద పుట్రలా.

ఇంకేం, అధిక లాభార్జనా పరులూ, దొంగవ్యాపారులూ, దొంగ డబ్బు దాచుకొన్న వారూ విజృంభించారు.

కొన్ని సరుకుల ధరలు ఆకాశాన్నంటితే, మరికొన్ని సరుకులు అదృశ్యమై చీటి బజారుబట్టాయి.

రూపాయి మారకం విలువ తగ్గింపు ప్రకటించిన తర్వాత దేశంలో ధరలు పెరిగే ప్రమాదము ఉన్నదని గ్రహించి కూడా ప్రభుత్వం తీసికొన్న తక్షణ చర్యలేమిటి?

ఆకాశవాణిలో మాత్రం మార్కెట్టు ధరలు ప్రకటిస్తున్నారు. అందువల్ల ధరలు అదుపులోనికి వస్తాయా? వినియోగదారులకి ధరలు తెలియక పోవటంచేత అని మార్కెట్‌లో పెరగటం లేదు. ఆకాశవాణి ప్రకటించింది కనుక ఆ ధరలకే వర్తకులు సరుకులమ్మాలన్న నియమంమాత్రం ఎక్కడుంది?

ఈమధ్య ఒక వినియోగదారు తన అనుభవాన్ని వివరించాడు. ఆకాశవాణి ధరలకంటె మీ ధరలు అధికంగా ఉన్నాయని వీరంటే, "పోయి ఆకాశవాణి ద్దే శానమన్నాడట వర్తకుడు!

ఈ పనికిమాలిన చర్యతప్ప ప్రభుత్వం, తీసుకొన్న తక్షణ చర్య శూన్యం. ఐదుళా పంచవర్ష ప్రణాళికల కలవాటుపడిన మన ప్రభువులకు తాత్కాలిక చర్యలను తీసికోవాలన్న ఆలోచన రాకపోయినా ఆశ్చర్యం లేదు.

కేంద్రంలో కంట్రోలు కేంద్రం, దానికి కొన్ని అనుబంధ యంత్రాలను సృష్టిస్తామని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈమధ్యనే ప్రకటించారు. పెద్ద యెత్తున సహకార రంగాన్ని వ్యాపార రంగంలో దింపుతామన్నారు. దిగితేగాని లోతు తెలియదటా. వీరు దిగిన తర్వాత వాటి లోతులు చూడవచ్చు.

కాని ప్రస్తుతానికి ధరలు మాత్రం అదుపులోనికి రాలేదు. అధిక ధరల అర్డినెన్సుకు కూడా ఇవి భయపడినట్లు లేదు. లేకపోతే విదేశ మారక ద్రవ్యం అవసరం లేకుండా మన రాష్ట్రంలోనే పెరిగిన గోంగూర సామాన్యుని కొనుగోలు శక్తికిమించి పెరుగగలదా?

సామాన్య మానవుడు కూరకు నోచుకోక వాడేది కారం జూన్ మాసాంతంలో కిలోటాలు మిరపకాయ ధర 4 5 రూపాయలుండేది ఇపుడది 400-450 రూపాయలకు పెరిగింది. రు 19-20 ఉన్న ఉల్లిపాయలు రు 30-36 కు, రు 140-150 ఉన్న ఎల్లిపాయలు 200-240 కు పెరిగాయి. 78 రూపాయలున్న కందులు రు 105, 124 ఉన్న శనగలు రు 181 కు పెరిగాయి. ఇలాగే వంటనూనెలూ, తేనూనె పెరిగాయి పోటీ!!

పనిబిడ్డలకు వాడే దక్షాపలు, పోలిక్కునంటివి మటుమాయమైనాయి మార్కెట్ నుండి.

విలాసవస్తువులు ముఖ్యంగా విదేశీ దిగుమతులు, విదేశాల నుండి దిగుమతైన సరాఫాతో తయారైన వస్తువులూ విరీతగా పెరిగాయి. ధనికులు వీటిని అధికంగా వాడతారు కనుక సామాన్యుడు అంతగా బాధపడడు. కాని పెరుగుదల అన్నది మార్కెట్‌లోవుంటే, సహకంపనముగా మిగిలినవాటి ధరలు పెరిగే అవకాశంఉన్నది.

పరిశ్రమల యాజమానులు తమ దేశభక్తిని ప్రదర్శిస్తామని ప్రభుత్వానికి వాగ్దానం చేశారు. "తక్షణమే మా ఉత్పత్తుల ధరలు పెంచం" అన్నారు. కొంతకాలం తర్వాత ధరలను పెంచం అని చెప్పలేదు కనుక తర్వాత పెంచినందువల్ల వారి "దేశభక్తి" దెబ్బతినదు.

తమ "దేశభక్తిని" ప్రదర్శించానికి వెల్లడించాలన్న తహతహలతో వీరు "మా ఉత్పత్తుల ధరలు పెరుగలేదు; మా సరుకులకు అదనపు సొమ్ము చెల్లించకండి" అని కొన్ని పరిశ్రమల వారు ప్రకటనలు చేశారు వీరు తమ సరుకుల లిస్టు ప్రకటనలో ఇచ్చివా, వాటికి చెల్లించవలసిన ధరయెంతో వివరించకుండా జాగ్రత్తపడ్డారు.

మరో కంపెనీవారు తమ ఉత్పత్తులకు వినియోగదారులు చెల్లించవలసిన ధరలను ప్రకటించారు. ఆ ధరలపైనే సెల్సుటాక్సు, ఎక్సైజ్ అదనముగా చెల్లించాలా లేక అన్ని పన్నులతో కలిపి, అసరుకు ధరఅంతా అన్న విషయాన్ని స్పష్టంగా ప్రకటించలేదు.

ఉత్పత్తిదారులు పెద్ద పెద్ద అక్షరాలతో పెద్ద పత్రికలలో ప్రకటనలుచేసి, దేశానికి తమ దేశభక్తిని ప్రచారం చేసి లాభాలే కాని వాటివల్ల వినియోగదారులకు మాత్రం ఉపయోగంలేదు. సరుకు ధరలు ప్రకటించకపోవటముచేత వాటి ధర ఎంతో వినియోగదారులకు తెలియదు; అందుచేత వర్తకులు చెప్పిన ధరను నమ్మకతప్పదు వస్తువుల ధరలు తెలిసినా, పన్ను అదనముగా చెల్లించవలసి దీ, లేక పన్నులకలుపుకొనే ధరలు అలా వున్నది వినియోగదారులకు తెలియదు. కనుక వ్యాపారస్తులు ఉత్పత్తిదారులు నిర్ణయించిన ధరలకంటే అధిక సొమ్ములు రాబట్టుకోనే అవకాశం ఉన్నది. కొందరలా చేస్తున్నటులకూడా తెలియవస్తున్నది.

కనుక ఇట్టి అస్పష్టతకు తావులేకుండా ఉత్పత్తిదారులు, తమ ఉత్పత్తులపై వివరంగా వాటిధరలూ వాటిపై స్థానిక పన్నులను అధికంగా చెల్లించవలసినదీలేనిదీ స్పష్టంగా ముద్రించేటు ప్రభుత్వం తగిన చర్యలు తీసికోవాలి.

విదేశీ దిగుమతులతోనూ, విదేశీమారకద్రవ్యంతోనూ పని లేని కూరగాయలు, పాలు, గుడ్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అధిక ధరల డిమాండ్ వల్లనే అధిక లాభాలు తీయజూచేవారిపై ప్రభుత్వము గుర్తుచుకోవటం మంచిది.

జూన్ 24న భారత ప్రధాని శ్రీమతి ఇందిరకు విశాఖపట్నములో ప్రజలు ఘనస్వాగతము ఇచ్చారు.

ఫ్రాన్సు అధ్యక్షుని సమక్షంలో సోవియటు అణుయుద్ధప్రదర్శనం

ఫ్రాన్సు ఉపగ్రహాన్ని ప్రయోగించుటకు సోవియట్ అంగీకారం: వియత్నాం శాంతిని కోరుతూ సంయుక్త ప్రకటన విడుదల

మాస్కో, జూలై 1

రష్యా వాయకులు, తమ దేశంలో పర్యటిస్తున్న ఫ్రాన్సు అధ్యక్షునికి అణు యుద్ధ విన్యాసాలను ప్రదర్శించి చూపారు.

పైనికి దుస్తులలో వెడికమీద నిలుచుండి విన్యాసాన్నిడీగాల్ చూచారు కాంబుల పేలుడు, వ్యయం చోదక అస్త్రాల గమనము, టాంకులు, సాయుధ శకటాల పాతను వీరు పరిశీలించారు.

ఈ విన్యాసాలలో పదివేల మంది సైనికులు పాల్గొన్నారు.

విదేశీ తోడ్పాటు ఆగితే వియత్నాంలో శాంతి ఏర్పడుతుందని సోవియట్ ఫ్రాన్సులు ప్రకటించాయి.

సోవియట్; యూనియన్ లో ప్రాన్సు అధ్యక్షుని పన్నెండు రోజుల అధికార పర్యటన తర్వాత విడుదలైన సంయుక్త ప్రకటనలో ఈ సయాన్ని పేర్కొన్నారు.

వియత్నాంలో 1954 జనీవా ఒప్పందాన్ని అమలు జరుపాలని, విదేశీ తోడ్పాటు ఆగిపోవాలని, ఇద్దరూ కోరే ఇప్పటి సుస్థిర శాంతి స్థాపనకు మార్గమని సంయుక్త ప్రకటనలో వివరించారు.

సోవియట్ అధ్యక్షుడు పోడ్‌గోర్నీ, కమ్యూనిస్టుపార్టీ అధినేత బ్రెజ్నేవ్ ప్రధాని కోసిగిన్‌లను తమ దేశం సందర్శించవలసినదిగా డీగాల్ ఆహ్వానించారు; ఈ ఆహ్వానాన్ని సోవియట్ వాయకులు అంగీకరించారు.

శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక ఒప్పందాలు అమలు జరుగుతున్న తీరును సమీక్షించుటకు సంవత్సరానికొకసారైనా సమావేశం జరపాలని ఉభయపక్షాల వారూ నిర్ణయించారు. ఒక సమావేశము మాస్కోలో జరిగితే రెండవ సమావేశము పారిస్‌లో వరుసగా జరుపనిశ్చయించారు.

పదేండ్ల కాలము అమలులో ఉండే రోదసీ పరిశోధనా ఒప్పందాన్ని రష్యా ఫ్రాన్సులు చేసుకొన్నారు. ఈ ఒప్పందము ప్రకారము ఫ్రెంచి ఉపగ్రహాన్ని రష్యా ప్రయోగిస్తుంది.

పారిస్ - మాస్కోలమధ్య "హాట్ లైన్" వార్తాప్రసార సౌకర్యం ఏర్పడుటకు ఉభయపక్షాలూ అంగీకరించాయి

రష్యా, ఫ్రాన్సుదేశాలు సంప్రదింపుల కొనసాగించదలచినట్లు సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

తీవ్రమైన చర్యలు తీసికొనక పోయినట్లయితే ధరమాత్రం అదుపులోకి రావు. అందుచేత ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలి

పైకి మేము ధరలు పెచలేదంటూ ఉత్పత్తుల సైజును తగ్గించేవారిని, ప్యాకింగ్ సైజును తగ్గించకుండా లోపలి సరుకు పరిమాణాన్ని తగ్గించేవారినీ, కనిపెట్టవుండి, వీరి అధిక లాభాపేక్షకు అవకాశం పడ్డించాలి.

తీవ్రమైన చర్యలకు ప్రభుత్వం పూనుకోకపోతే పెద్దయెత్తున సహకార రంగం నిత్యజీవితావసర సరుకుల వ్యాపారంలో దిగినా సత్ఫలితాలు మాత్రం కలుగవు. మంత్రులకు చింతకాయల్లు రాలవన్న సామెత సుమా!

యమ్. ఎ. ప్రీవియస్ ఇంగ్లీషు లిటరేచర్

425 27 32 33 34 35 36 37 38 39 43 49 52 54 56 59 60 69 77 88 90.

యమ్.ఎ ఫైనల్ పొలిటికల్ సైన్స్

ప్రథమ శ్రేణి

781 కృష్ణారావు, 797 సయంద్ జావీద్ అలం.

ద్వితీయ శ్రేణి

777 78 79 80 83 84 88 94 95 96 98 99 801 4 12 15.

మరా: 791 92 ఫలితాలు తరువాత ప్రకటించబడును.

యమ్.ఎ. ఫయినల్ లిటిరేచర్ అండ్ కల్చర్

ప్రథమ శ్రేణి

918 జమీదా బేగం

914 బి జ్ఞానపురుషుడు

ద్వితీయ శ్రేణి

908 9 10 11 12 13 15 16 17.

యమ్.ఏ.ఫైనల్ జాగ్రఫీ

ద్వితీయ శ్రేణి

933 34 35 36 38

యమ్. ఏ. ఫయినల్ సంస్కృతం

ప్రథమ శ్రేణిలో డిస్టింక్షన్

973 ఆనందతీర్థ వర్లేడికర్.

ప్రథమ శ్రేణి

974 బి. నర్సి హోచార్యులు.

979 యం. యస్. రంగాచార్య.

977 బి. అనసూయా దేవి.

981 బి వెంకటశేషశర్మ

ద్వితీయ శ్రేణి

975 976.

యం. యస్సీ. ఫయినల్ ఫిజిక్స్

ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ఫస్టు డివిజన్

276 బి. శ్రీనివాస సాహిత్యులు.

289 మలి పాలా...

279 ఇ. వెంకటరామశాస్త్రి.

287 యస్. రాధాకృష్ణ.

277 ఎ. సర్వేశ్వరాచారి.

ద్వితీయ శ్రేణి

270 71 72 73 74 75 78 80 81 82 84 86 88 90 91 92 93.

నేషనల్ స్కాలర్‌షిప్స్

ఉస్మానియా కాలేజీలగల విద్యార్థులకు భారత ప్రభుత్వపు నేషనల్ స్కాలర్ షిప్పులు మంజూరు చేశారు.

బి ఎ పార్టు 2

రోల్ నెంబర్లు: 6554 3676 3648 3610 3645 6642 4730 6714 3659 6545 3890.

బి. యస్సీ పార్టు 2

2026 901 1235 2581 2008 1906 2333 287 622.

బి యస్సీ. (స్పెషల్)

2 4.

బి కాం. పార్టు 2

7641 7654

యల్. యల్. బి (ఫయినల్)

844.

బి. ఇ. డి.

221.

మెట్రిక్యులేషన్

58.

యమ్. ఎ. ప్రీవియస్ పొలిటికల్ సైన్స్

201 2 3 8 12 13 14 15 16 17 20 21 22 23 24 26 28 31 35 36 45 52 714.

మరా: 204 5 32 49 50 57 ఫలితాలు తర్వాత ప్రకటిస్తాము.

యం. ఎ. ప్రీవియస్ జాగ్రఫీ

353 55 58.

ఉస్మానియా బి.యస్సీ. పార్టు-2 (వోల్టు) (ప్రీ-యం. యస్సీ ఆస్థానమీ)

3050 51 52 53 54 అస్ట్రానమీలో మాత్రమే కృతార్థులైనారు.

బి. ఇ. 4/5 మైనింగ్

2427 28 32 33 34 36 38.

ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు పరీక్ష పూర్తిచేశారు.

2443 44 45 46

బి. ఇ. 5/5 సివిల్

2481 యస్. విశ్వేశ్వర రావు

డిస్టింక్షన్‌లో ప్రథమ శ్రేణిలో ప్యాసయ్యారు.

ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ప్రథమ శ్రేణి

2485 జి. మోహన్ రావు

2479 షహ్మద్ మోయిజ్

2478 ఇందుశేఖర్ రక్షిత్

2490 2527 2538 2492

ద్వితీయ శ్రేణి

2480 83 84 86 88 93 95 96 97 98 2501 2 3 6 11 12 16 18 19 21 23 31 35 36 39 43 45 46.

బి. ఇ. 4/5 మైనింగ్

ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ప్రథమ శ్రేణి

2801 ఘనశ్యామ్

2803 టి. చెంచయ్

2804 వీరేష్ శర్మ

2813.

ద్వితీయ శ్రేణి

2800 2 6 9 10

బి. ఇ. / ఎలక్ట్రికల్

ద్వితీయ శ్రేణి

2834 36 37 38

బి.ఇ. 4/4 మెకానికల్

ద్వితీయ శ్రేణి

2841 42 43 44 45 46.

బి. ఇ. 4/4 మైనింగు

2851.

యమ్. ఎ. ప్రీవియస్ ఫిలాసఫీ

79 80 83 85 86 87 88 89 91 92 93 94 97 98 99 107 12 18 20 24 32 40 41 43 44

మరా: 82 84 104 5 84 86 ఫలితాలు తర్వాత ప్రకటిస్తాము.

యం. ఎ. ప్రీవియస్ పొలిటికల్ సైన్స్

201 2 3 8 12 13 14 15 16 17 20 21 22 23 24 26 28 31 35 36 45 52 714.

మరా: 204 5 32 49 50 57 ఫలితాలు తర్వాత ప్రకటిస్తాము.

యం. ఎ. ప్రీవియస్ జాగ్రఫీ

353 55 58.

రూపాయి మారకం విలువ తగ్గింపు

ఎగుమతుల అభివృద్ధికి దోహదం

న్యూఢిల్లీ, జూలై 1

మన దేశంలో అయిదవ అందులో మా ముఖ్యంగా కొత్తగా అభివృద్ధిపరచబడుతున్న దేశంలో ఎగుమతి అభివృద్ధి ఎంతో అవసరం. మన పరిశ్రమలకు అవసరమయ్యే యంత్రాలూ, ఇతర భారీపరిశ్రమలకు దిగుమతి చేసుకోడానికి ఎంతో అవసరమైన విదేశీ మారక ద్రవ్యం సముపార్జనకు ఎగుమతులే మూలాధారం. దేశంలో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించినప్పటినుంచీ ఎగుమతుల అభివృద్ధిరయి తీవ్రగతి ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మన దేశం నుంచి ఒక్క క్రిటన్‌కు మాత్రమే ప్రధానముగా వ్యవసాయోత్పత్తులు ఎగుమతి అవుతుండేవి. తయారీ సరుకులయంత్రాలు లేదా ఇనుపరింగు పొమగుళ్లు మొదలయినవేవీ మన దేశం నుంచి ఎగుమతి అయేవి కావు.

పంచవర్ష ప్రణాళికల ద్వారా ఒక వంక ఎగుమతుల మూలముగా ఇంకా ఎక్కువ ఆదాయం సంపాదించాలనీ మరొకవంక దళరకాల వస్తువులు పూర్వం కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతిచెయ్యాలనీ ఉద్దేశ్య పడింది. గత 15సంవత్సరాలుగా మనము చేసిన తీవ్రకృషి మూలముగా మనం నేటా రూ 600 కోట్ల విలువమేరకు సరుకులు ఎగుమతిచెయ్యగలుగుతున్నాం. కాని మన దిగుమతులు శీఘ్రంగా పెరుగుతున్నాయి. పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశంలో పెద్దఎత్తున అనేక పరిశ్రమలు స్థాపించడం మూలముగా యంత్రాలు, భారీ సామగ్రులు విదేశాలనుంచి విస్తారంగా దిగుమతి చేసుకోవలసివస్తున్నది. ఇలాఎగుమతుల మూలముగా వచ్చే ఆదాయం కంటే దిగుమతుల మూలముగా అయ్యే ఖర్చు చివరికముగా పెరిగిపోవడంచేత మనం విదేశీ సహాయం అర్థించవలసి వచ్చింది.

మన రూపాయి మారకం విలువ తగ్గించడానికి ఒక కారణం ఇది. మన ఎగుమతుల అభివృద్ధికి ప్రోత్సాహము కల్పించడానికి దిగుమతులను సాధ్యమైనమేరకు తగ్గించేలా చేయడానికి ఈ మార్పు దోహదకారి కాగలదని అశిస్తున్నారు. ఎగుమతుల అభివృద్ధికి ప్రోత్సాహము కల్పించడానికి ఇటీవలి మేరకు అమలులో ఉన్న వివిధ పథకాలను ఎగుమతి అభివృద్ధి పథకాలని వ్యవహరిస్తున్నారు. వీటిని అప్పుడప్పుడు మారుస్తూవచ్చారు. ఎగుమతిదారులకు సబ్సిడీ ఇవ్వడానికి వీటి ద్వారా అవకాశం కలిగింది. ఉదాహరణకు మాలు వస్త్రాల ఎగుమతిదారులకు మూటకి రూ 15ల నుంచి రూ 0 వరకు ఈ విధముగా సబ్సిడీ కింద లభిస్తున్నది అయితే తర్వాత కాలంలో ఈ పథకాల మూలముగా కొన్ని అవకాశాలు వచ్చాయి. వర్తకులు కొన్ని అక్రమాలు చేయడం ప్రారంభించారు. కొందరు అవార్డు పట్టుదారులు నిర్గత పూర్‌లో మరీ తక్కువ ధరకు అమ్మినట్లు లెక్కలు చూపి సబ్సిడీ సంపాదించారు తర్వాత వాటినే యెక్కువ ధరకు అమ్మకొని విదేశపు లాభాలు ఆర్జించారు ఇట్లా చాలా విధముల విషయములో జరిగింది ఇది ఇలా వుండగా మనకు అంతగా అవసరము లేనివస్తువులు కూడా పెద్ద యెత్తునదిగుమతి చేసుకోవడం యెక్కువయ్యింది.

రూపాయి మారకం విలువతగ్గింపకుండానే కేవలం యెగుమతుల అభివృద్ధి పథకాల మూలముగా యెగుమతుల మూలముగా ఆదాయం పెంపొందింపవచ్చునని కొందరు వాదించారు. కాని అవరమరీత్యా సౌద్యం కాదని వాస్తవంగా జరుగుతున్న దాన్నిబట్టి చూస్తే ఈ వాదం నిలువదని స్పష్టము అవుతోంది. అందువల్ల మన రూపాయి మారకం విలువ తగ్గించి యెగుమతులకు ప్రోత్సాహం కల్పించాలని దిగుమతులు సాధ్యమైన మేరకు తగ్గేలా చెయ్యాలని ప్రభుత్వం ఉద్దేశించింది.

కేరళలో రాజకీయ సుస్థిరత్వానికి ప్రజల కృషి

అవసరమని శ్రీమతి గాంధి ఉద్బోధ

త్రివేండ్రం, జూలై 1

కేరళలో రాజకీయ సుస్థిరతకు కేరళప్రజలు అత్యంతకృషిచేయవలసి వుందని ఈరాజకీయ సుస్థిరతకు ఈమార్గం తప్ప గత్యంతరం లేదని నిన్నఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

శ్రీమతిగాంధి విదేశాలలో మన్నుటన్నూ ఒక వన్నకు పైనమాట్లాడం చెప్పారు.

రాష్ట్రంలో రాజకీయ ఒప్పందాలు ప్రభుత్వ సుస్థిరత్వం మొదలయిన అంశాలు ప్రజల శ్రద్ధాక్షులపైన, కృషిపైన ఆధారపడి వున్నాయని అన్నారు.

లంచ తీసుకున్న ఆర్ ఐ పట్టుబడి

హైదరాబాదు, జూలై 1

చిత్తూరుజిల్లాకు చెందిన ఒకరెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒకరిని రు. 40 లంచం తీసుకుంటుండగా ఆవినితి నిరోధకశాఖ వారు పట్టుకున్నారు

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్నతనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేకవిధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయసు కాక విసుగు చెందిన యెడల ఈ దివమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) వెక్స్ పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను వయసుదేసిన వారిని కలిగిన పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, కేవలం 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

వరమల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగులేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము— ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

హైదరాబాదు సిటి సివిల్ కోర్టు, సెకెండు అడిషనల్ జడ్జికోర్టులో

I. A. No. 275 of 1966
in
O. S. No. 68 of 1964

టి రాజేంద్రప్రసాద్ .... వాది పిటిషనర్

Vs

టి వెంకటామయ్య .... ప్రతివాది

పై అప్లికేషను ప్రతివాది హాజరగుటకు 7-7-66 నకు నోటీసు జారీ చేయబడినది. ప్రతివాది హాజరుకానియెడల పైకేసు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

హైదరాబాదు 1-7-66

చల్లా ఓబుళపతి చౌదరి
వాది అడ్వొకేటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య పరిశ్రమల శాఖ

(ఉద్యోగపదకాలు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ హైదరాబాద్

పార్టు I

దిగువ సూచించిన పదవులకు, హైదరాబాద్, నిజాంపాడ్ మరియు నగర నివాసులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంటర్‌వ్యూ లెటర్ రుజువుతో పాటు పంపుట కు వధకం

వైర్ మన్ సెక్షన్

	పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
I ఇన్స్పెక్టర్.	1	135/- మొత్తం
అసిస్టెంట్ ఇన్స్పెక్టర్.	1	75/- "

ప్లంబింగ్ సెక్షన్

	పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
II ఇన్స్పెక్టర్.	1	125/- మొత్తం
అసిస్టెంట్ ఇన్స్పెక్టర్.	1	75/- "

దరఖాస్తుదారులు దిగువ యోగ్యతలు కలిగి యుండవలెను,

ఇన్స్పెక్టర్:-

సాధారణ విద్యాయోగ్యతలు

కనీసం కొత్త 9వ తరగతి ప్యాసు

సాంకేతిక విద్యా యోగ్యతలు

రెండు సంవత్సరాల అనుభవంతో పైన పేర్కొన్న వృత్తిలో ఆలిండియా గుర్తింపు పరీక్షలో ప్యాసు లేదా సమానానుభవంగల వారికి ప్రాముఖ్యం.

వయస్సు:- 40 సం. లోపు

అసిస్టెంట్ ఇన్స్పెక్టర్స్

సాధారణ విద్యాయోగ్యతలు

కనీసం కొత్త 9వ తరగతి ప్యాసు

సాంకేతిక విద్యా యోగ్యతలు

ఒక సంవత్సరం అనుభవంతో పైన పేర్కొన్న వృత్తిలో ఆలిండియా గుర్తింపు పరీక్షలో ప్యాసు.

వయస్సు: 40 సం. లోపు.

దరఖాస్తు దిగువ పేర్కొనబడిన తేదీ నాటికి 15-7-56 సా॥ 5-0 గం॥ లోపు అందజేయవలెను ఇతర సమాచారం అసిస్టెంట్ డైరెక్టర్ ఉద్యోగపదకాలు) కార్యాలయం, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్ నుండి పొందవచ్చును.

అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగపదకాలు)

పార్టు II

